ABN ఆంధ్రజ్యోతి

నీటిని పొదుపుగా ఉపయోగించాలి

పత్తిపుత్తూరు లో రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

వడమాలపేట, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): ఎల్‌నినో పరిస్థితుల్లో రైతులు నీటిని పొదుపుగా వినియోగించాలని తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త మురళీకృష్ణ సూచించారు. మంగళవారం శాస్త్రవేత్తలు, ఎస్వీ వ్యవసాయ కళాశాల అధ్యాపకులు, పీజీ విద్యార్థులు పత్తిపుత్తూరు పరిసరాల్లో వరి సాగు పద్ధతులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సాగు నీటిని పొదుపుగా ఉపమోగిస్తూనే పొలంలో తడి ఉండేలా చూసుకోవాలని చెప్పారు. ప్రస్తుతం వరిలో ఆకునల్లి పురుగు సోకిందని నివారణకు ఓమైట్ 2.5 మిల్లీ లీటర్లు ఒక లీటర్‌లు నీటితో కలిపి పిచికారీ చేయాలన్నారు. సాగు భూమిలో తడి తగ్గితే తెగుళ్ల ఉధృత పెరుగుతుందని రైతులు పొలాలను నిత్యం పరిశీ లిస్తూ సమగ్ర పంట సంరక్షణ చర్యలు చేపట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ఖలీముల్లా, కేవీ ప్రసాద్, పుల్లంరాజు, హసీనా, వ్యవసాయాధికారి విజయ్‌కుమార్, అధ్యాపకులు సుధారాణి, రాఘవేంద్ర పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

రాస్ కేవీకేను సందర్శించిన మలేషియా విద్యార్థులు

డ్రోన్ వినియోగంపై మలేషియా విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కేవీకే శాస్త్రవేత్తలు

రేణిగుంట: మండలంలోని రాస్ కృషి విజ్ఞాన కేంద్రాన్ని మలేషియా విద్యార్థులు సందర్శించారు. శ్రీపద్మావతీ మహిళా విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఉచ్చతర్ శిక్షణ అభియాన్(పి.ఎం.ఉషా) కార్యక్రమంలో భాగంగా మలేషియాలోని టెర్రన్గను విశ్వవిద్యాలయం నుంచి 23 మంది విద్యార్థులు మంగళవారం ఇక్కడికి చేరుకున్నారు. కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు వీరికి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా డ్రోన్‌తో వ్యవసాయ వినియోగం, వివిధ వర్గాల వారికి అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, రాస్ కేవీకే వివిధ కార్యక్రమాల గురించి సూచించారు. మహిళా విశ్వవిద్యాలయ గృహ విజ్ఞాన విభాగ బోధనా సిబ్బంది డాక్టర్ అరుణ, డాక్టర్ భారతి, డాక్టర్ శాంతి, శ్రీరామ్, కేవీకే శాస్త్ర వేత్తలు సుధాకర్, దివ్య, రాముకుమార్, తరులు పాల్గొన్నారు.

Date : 19/08/2026 EditionName : ANDHRA PRADESH(TIRUPATI) PageNo : 04

ఆంధ్రప్రభ

Scan to Read Full Paper

సీఎల్ఎన్ పల్లిలో ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన

రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

వరదయ్యపాలెం, ఆగస్టు 10 (ఆంధ్రప్రభ) : మారుతున్న వాతావరణ పరిస్థితులు, ముఖ్యంగా ఎల్నినో ప్రభావంపై రైతులు ముందస్తు అవగాహన కలిగి ఉండాలని ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం అధికారులు, శా స్త్రవేత్తలు సూచించారు. ఈ రోజు వరదయ్యపాలెం మండలం సి.ఎల్.ఎన్. పల్లి గ్రామంలో రైతులకు వాతావరణ మార్పులు, పంటల యాజమాన్యంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ వి. సుమతి, అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ వి. చంద్రిక ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఎల్‌నినో వల్ల పంటలపై పడే ప్రభావాన్ని, వాటిని ఎదుర్కొనే సమర్థవంతమైన పద్ధతులను రైతులకు వివరించారు. ఈ అవగాహన సదస్సులో వివిధ విభాగాల శా స్త్రవేత్తలు, అధికారులు పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. పరిశోధనా స్థాన శా స్త్రవేత్తలు డాక్టర్ టి. మురళీకృష్ణ, డాక్టర్ టి. ప్రతిమ; ఆర్ఎఎస్ఎస్ శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ అనిల్; ఎస్.వి. అగ్రికల్చరల్ కాలేజ్ ప్రొఫెసర్లు డాక్టర్ లక్ష్మి, డాక్టర్ నిర్మల్ కుమార్; వ్యవసాయ శాఖ అధికారులు ఏడీఏ సుబ్రమణ్యం, ఏఓ గౌరి, ఏఈఓ ప్రవీణ్, కవిత; ఎంపీఈఓలు పద్మ, సోనియా; వీఏఏ అంజి నాయక్; ఎన్ఎంఎన్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

2026-08-11 | Chittoor | Page 13
Source: epaper.prabhanews.com

వార్త
11 Aug 2026 - Page 7

రైతులకు వరి సాగుపై అవగాహన కార్యక్రమం

నాగలాపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త: నాగలాపురం మండలంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, తిరుపతి రాస్ కేవీకే శాస్త్రవేత్తలు, ఎస్వీ అగ్రికల్చర్ కాలేజీ(తిరుపతి) అధ్యాపకులు, విద్యార్థులు, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా ఎలినినో కం బ్యాక్టీమ్ నాగలాపురం మండలం ఎంఎం కండ్రిగ గ్రామంలో రైతులకు పంటలపై ఎలినినో ప్రభావం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్తలు టి.మురళీకృష్ణ, టి.ప్రతిమ ఎలినినో సందర్భంగా పంటల ప్రణాళిక, వరిసాగులో ప్రత్యామ్నాయ పద్ధతులు, ఆరుతడి పంటల ప్రాముఖ్యత గురించి వివరించారు. వరిలో వ్యాపిస్తున్న వరి నల్లి ఉధృతిని నివారించడానికి స్పిరోమెసిఫిన్ 1.25 మీ.లీ, ప్రొపికోనజోల్ 1మీ.లీ, ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. రాస్ కేవీకే ప్రధాన శాస్త్రవేత్త ఎస్.శ్రీనివాసులు ఎలినినో అధిక ఉష్ణోగ్రతల వలన ఆశించు రసంపీల్చు పురుగుల నివారణ, పచ్చరొట్టె ఎరువులు, పీఎండీఎస్ జీవన ఎరువుల ప్రాముఖ్యత, ఎలినినో సందర్భంగా వేయవలసిన పశుగ్రాసం పంటల గురించి వివరించారు. సత్యవేడు వ్యవసాయ సహాయ సంచాలకులు జె.సుబ్రహ్మణ్యం ఈ పంట రైతు యాప్(ఏపీఏఐఎంఎస్), ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన(పీఎంఎఫ్‌బీవై) పథకం ద్వారా వరిపంటకు ఆగస్టు 15వ తేదీ లోపు పంటల బీమా నమోదు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్వీ అగ్రికల్చర్ కాలేజీ(తిరుపతి),అధ్యాపకులు టి.లక్ష్మి, ఏఆర్ నిర్మల్‌కుమార్, రాస్ కేవీకే ఎస్ఎంఎస్ అనిల్‌కుమార్, మండల వ్యవసాయాధికారి చిట్టిబాబు, ఏఈవో భరత్, వీఏఏ గజలక్ష్మి, వీహెచ్ఏ రాజేష్, ప్రకృతి వ్యవసాయసిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

కృషి విజ్ఞాన కేంద్రం సేవలు హర్షణీయం..రైతుల ఆదాయం పెంచే సాంకేతికతలతోనే ప్రగతి సాధ్యం..

రేణిగుంట మన ధ్యాస ఆగస్టు 23.

?కరకంబాడిలోని రాస్ కృషి విజ్ఞాన కేంద్రం గత 35 ఏళ్లుగా రైతులకు అందిస్తున్న సేవలు ఎంతో ప్రశంసనీయమని భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ దాక్టర్ రాజ్ బీర్ సింగ్ కొనియాడారు. తిరుపతిలో నిర్వహించిన రైతులు-శాస్త్రవేత్తల చర్చా కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఉమ్మడి చిత్తూరు జిల్లాలో రైతుల ఆదాయాన్ని పెంచేందుకు కేంద్రం చేవడుతున్న విభిన్న కార్యక్రమాలను అభినందించారు. ముందుగా ఆచార్య ఎన్.జీ. రంగా విగ్రహానికి నివాళులర్పించిన అధికారులు, ఆ తర్వాత ప్రదర్శనా క్షేత్రాలను సందర్శించి మొక్కలు నాటారు. సాంకేతికతను రైతులకు చేరవేయడంతో పాటు, వ్యవసాయ రంగంలో యువతను ప్రోత్సహించడానికి అందిస్తున్న శిక్షణల గురించి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా అభ్యుదయ రైతుల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేవీకే చైర్మన్ డాక్టర్ ఎస్. వెంకటరత్నం సంస్థ సేవల గురించి, అటారీ డైరెక్టర్ డాక్టర్ షేక్ ఎన్. మీరా కేంద్రాల ప్రాముఖ్యత గురించి వివరించారు. కేవీకే హెడ్ డాక్టర్ శ్రీనివాసులు జిల్లా ప్రగతి నివేదికను సమర్పించారు. అనంతరం శాస్త్రవేత్తలు ఎల్ నినో వాతావరణ పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నేల-నీటి సంరక్షణ, సేంద్రీయ మరియు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. చివరగా నూతన ప్రచురణలను ఆవిష్కరించి, రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాలు, జీవ పురుగుమందులు, ఖనిజ లవణ మిశ్రమాలు మరియు సూక్ష్మపోషకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలు విశ్వవిద్యాలయాల సంచాలకులు, శాస్త్రవేత్తలు మరియు 30 మంది రైతులు పాల్గొన్నారు.

Hans India

KVKs play key role in raising farmers' income: Rajbir Singh

HANS NEWS SERVICE
TIRUPATI

- Dr Rajbir Singh, Deputy Director General (Agricultural Extension), ICAR, emphasized that Krishi Vigyan Kendras (KVKs) are vital in helping farmers adopt modern agricultural technologies and improve net income
- Speaking at a farmer-scientist interface in Karakambadi, Dr Singh commended the RASS KVK for its dedicated service to the local agricultural community over the past 35 years
- ICAR is conducting specialized skill training programs designed to encourage rural youth to pursue agriculture and allied entrepreneurial ventures

ICAR Deputy Director General Dr Rajbir Singh, RASS General Secretary Dr S Venkataratnam, Head of RASS KVK Dr S Srinivasulu and others releasing a publication in Tirupati on Sunday

DR Rajbir Singh, Deputy Director General (Agricultural Extension), ICAR, New Delhi said Krishi Vigyan Kendras (KVKs) play a key role in helping farmers adopt new technologies and improve their returns. Speaking at a farmer-scientist interaction at the RASS Krishi Vigyan Kendra (KVK) in Karakambadi on Sunday, Dr Singh said the services provided by the Kendra to the farming community for the past 35 years were commendable.

Following scientific farming practices suggested by KVK experts could help farmers reduce production costs and increase net income.

The skill training programmes being conducted by ICAR to encourage rural youth to take up agriculture and allied activities. He interacted with progressive farmers and learnt about their experiences.

Head of RASS KVK Dr S Srinivasulu presented the Kendra's activities and achievements in the district. Director, ICAR-ATARI, Hyderabad Dr Shaik N Meera explained the progress of KVKs in Andhra Pradesh, Telangana and Puducherry. Officials and scientists from agricultural and veterinary universities advised farmers on crop management, soil and water conservation, and organic and natural farming practices in view of prevailing El Nino conditions. They also addressed farmers' queries on standing crops.

RASS General Secretary and Chairman of KVK Dr S Venkataratnam, Director of Research Dr V Sumathi, Dr B Shobha Mani, Dr V Chandrika, scientists and staff of KVK, along with 30 farmers, participated in this programme.

తెలిపారు. ప్రత్యేకాశీర్వచనాలు అందించి స్వామి అమ్మవార్ల చిత్రపటాలను ఎఱి. లోకేష్‌బాబు అందించారు.

కృషి విజ్ఞాన కేంద్రాలదే కీలక పాత్ర

రేణిగుంట, ఆగస్టు 23 ప్రభాతవార్త: రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికతను చేరువ చేయడంలో కృషి విజ్ఞాన కేంద్రాల పాత్ర కీలకమని భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డా. రాజేబీర్ సింగ్ అన్నారు. తిరుపతి జిల్లా, రేణిగుంట మండలం కరకంబాడి చైతన్యపురంలోని రాస్ కృషి విజ్ఞాన కేంద్రాన్ని ఆదివారం సందర్శించిన ఆయన రైతులు, శాస్త్రవేత్తలతో నిర్వహించిన చర్చా కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా రైతు బాంధవుడు ఆచార్య ఎన్‌జీరంగా విగ్రహానికి నివాళుల ర్పించారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్రంలోని వివిధ ప్రదర్శనా క్షేత్రాలను పరిశీలించి, పంట పొలంలో మొక్కలు నాటారు. రైతుల ఆదాయం పెంపొందించేందుకు గత 35 ఏళ్లుగా రాస్ కృషి విజ్ఞాన కేంద్రం నిర్వహిస్తున్న కార్యక్రమాలు, వాటి ఫలితాలు ప్రశంసనీయమని డా. రాజేబీర్ సింగ్ పేర్కొన్నారు. కేంద్ర శాస్త్రవేత్తల సూచనల మేరకు ఆధునిక పద్ధతుల్లో సాగు చేయడం ద్వారా పెట్టుబడి ఖర్చులు తగ్గించుకుని మెరుగైన ఆదాయం పొందవచ్చున్నారు. యువతను వ్యవసాయ, అనుబంధ రంగాల వైపు ఆకర్షించేందుకు ఐసీఏఆర్ నిర్వహిస్తున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను వివరించారు. రాస్ ప్రధాన కార్యదర్శి డా. ఎస్. వెంకటరత్నం రాస్ ఆధ్వర్యంలో వివిధ రాష్ట్రాల్లో చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఐసీఏఆర్‌అటారి జోన్10 డైరెక్టర్ డా. షేక్ ఎన్. మీరా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పుదుచ్చేరిలోని కృషి విజ్ఞాన కేంద్రాల ప్రగతిని, వాటి ప్రాధాన్యతను విపిరీకరించారు. కేవీకే హెడ్ డా. ఎస్. శ్రీనివాసులు కేంద్రం ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన కార్యక్రమాల పురోగతిని పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. వ్యవసాయ, పశువైద్య విశ్వవిద్యాలయాల అధికారులు, శాస్త్రవేత్తలు ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో పంటలు, అనుబంధ రంగాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నేల-నీటి సంరక్షణ, సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. రైతుల సందేహాలకు సలహాలు, సూచనలు అందించారు. చివరగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రచురణలను విడుదల చేసి, రైతులకు ప్రత్యామ్నాయ పంటల విత్తనాలు, జీవ పురుగుమందులు, ఖనిజ లవణ మిశ్రమం, సూక్ష్మ పోషకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు, కేవీకే సిబ్బంది, సుమారు 30 మంది రైతులు పాల్గొన్నారు.

Scan to Read Full Paper

ఆధునిక సాగుపై రైతులకు కేవీకే మార్గదర్శనం

రేణిగుంట, ఆగస్టు 23 (ఆంధ్ర ప్రభ): వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతుల పొలాలకు చేరవేయడంలో కృషి విజ్ఞాన కేంద్రాలు కీలకంగా పనిచేస్తున్నాయని భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డా. రాజ్బీర్ సింగ్ అన్నారు. తిరుపతి కరకంబాడిలోని రాస్ కృషి విజ్ఞాన కేంద్రాన్ని ఆదివారం సందర్శించిన ఆయన రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య ఎన్జీ రంగా విగ్రహానికి నివాళులర్పించిన డా. రాజ్బీర్ సింగ్.. కేవీకేలోని పంటల ప్రదర్శనా క్షేత్రాలను పరిశీలించారు. అనంతరం పొలంలో మొక్కలు నాటారు. రైతులకు అందిస్తున్న శిక్షణ, సాంకేతిక సలహాలు, ప్రదర్శనా కార్యక్రమాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రైతులు ఆధునిక సాగు విధానాలను పాటించడం ద్వారా ఉత్పత్తి వ్యయాన్ని నియంత్రించడంతో పాటు దిగుబడి, ఆదాయాన్ని పెంచుకునే అవకాశం ఉందని ఆయన సూచించారు. వ్యవసాయం, పశుపోషణ, ఇతర అనుబంధ రంగాల్లో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఐసీఏఆర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను వివరించారు. రాస్ ప్రధాన కార్యదర్శి డా. ఎస్. వెంకటరత్నం సంస్థ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల్లో అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఐసీఏఆర్ -అటారీ జోన్-10 డైరెక్టర్ డా. షేక్ ఎన్. మీరా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పుదుచ్చేరిలో కేవీకేల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలపై వివరాలు వెల్లడించారు. కేవీకే హెడ్ డా. ఎస్. శ్రీనివాసులు జిల్లాలో కేంద్రం నిర్వహిస్తున్న రైతు శిక్షణలు, ప్రదర్శనలు, విస్తరణ కార్యక్రమాల పురోగతిని ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎల్నినో ప్రభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపిక, నీటి వినియోగం, నేల సంరక్షణలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ, పశువైద్య రంగాల నిపుణులు అవగాహన కల్పించారు. సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయ విధానాలపై కూడా రైతులకు సూచనలు అందించారు. కార్యక్రమం ముగింపులో కేవీకే ప్రచురణలను విడుదల చేశారు. రైతులకు ప్రత్యామ్నాయ పంటల విత్తనాలు, జీవ పురుగుమందులు, ఖనిజ లవణ మిశ్రమం, సూక్ష్మపోషకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధికారులు, శాస్త్రవేత్తలు, కేవీకే సిబ్బందితో పాటు సుమారు 30 మంది రైతులు పాల్గొన్నారు.

కరకంబాడి రాస్ కేవీకేలో రైతులతో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం

ఏపెరుంచారు.

శాస్త్రీయ సాగు పద్ధతులతో అధిక దిగుబడులు

కిసాన్‌మేళాలో మాట్లాడుతున్న చంద్రనాయక్

రేణిగుంట, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): రైతులు శాస్త్రీయ పద్ధతులతో పంటలు సాగు చేస్తే నాణ్యమైన, అధిక దిగుబడులను సాధించవచ్చని ఆత్మా పథక సంచాలకులు చంద్రనాయక్ తెలిపారు. మంగళవారం కరకంబాడిలోని రాస్ కృషి విజ్ఞానకేంద్రం(కేవీకే)లో నిర్వహించిన కిసాన్‌మేళాలో ఆయన మాట్లాడారు. రైతులు సంప్రదాయ సాగు పద్ధతులకు స్వస్తి పలకాలన్నారు. అదే సమయంలో సంప్రదాయ సేంద్రియ ఎరువుల వినియోగం అలవర్చుకోవాలని కోరారు. సమగ్ర సస్యరక్షణ, నీటి యాజమాన్యం, ప్రకృతి వ్యవసాయం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ప్రసాదరావు, పశుసంవర్ధక అధికారి చిట్టిబాబు, శాస్త్రవేత్తలు మురళీకృష్ణ, ప్రీతి, రామకృష్ణారావు, కేవీకే హెడ్ శ్రీనివాసులు, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

epaper.eenadu.net

మొక్కల్ని ఎలా పెంచాలంటే..

ఇంట్లో మొక్కలను పెంచుకోవడం అంటే చాలా మందికి ఆసక్తి ఉంటుంది. అయితే, ఏ మొక్కను.. ఎలా పెంచాలో తెలియక నర్సరీకి వెళ్లి ఏదో ఒకటి తీసుకువస్తుంటారు. ఆ తర్వాత వాటి నిర్వహణ సరిగా లేక వాడిపోతాయి, లేదా చనిపోతాయి. మొక్కల పెంపకం ఒక పని కాదు. అది ఒక సజీవ ప్రయోగశాల. అన్నీ ఒకే వాతావరణంలో పెరుగుతాయనుకుంటే పొరపాటే. కొన్నింటికి ఎక్కువ నీరు అవసరముంటే, మరికొన్ని తక్కువ నీటితోనూ బతికేస్తాయి. సరిపడా నీరందకపోయినా.. ఎక్కువ పోసినా మొక్క బతకడం కష్టం. సరైన మొక్కను ఎంచుకోవడం దగ్గర్నుంచి ఇంటి వాతావరణం, మట్టి ఎంత ముఖ్యమో.. గదిలో వెలుతురు.. వేడి, గాలి ప్రసరణ కూడా అంతే ముఖ్యం. కొన్ని చిట్కాలు పాటించి మొక్కలను పెంచితే ఇంటి ఆవరణను ఆహ్లాదకరంగా మార్చొచ్చు.

మట్టి, కుండీల ఎంపిక ఇలా..

మొక్క ఆరోగ్యంగా ఎదగాలంటే వేర్లు బలంగా ఉండటమే కాదు.. మట్టి, కుండీల ఎంపిక కూడా కీలకం. వేర్ల పరిమాణం కంటే 2 లేదా 3 అంగుళాలు ఎక్కువ ఉండేలా కుండీని తీసుకోవాలి. మరీ పెద్దగా ఉంటే నీరు నిలిచి మొక్క వాడిపోయే ప్రమాదముంది. అదనపు నీరు బయటకు వెళ్లేలా కుండీకి రంధ్రాలు తప్పనిసరిగా ఉండాలి.

- టెర్రాకోట కుండీలు వేర్లకు గాలి ఆడేలా చేసి, మొక్క కుళ్లిపోకుండా చేస్తాయి.
- ప్లాస్టిక్ కుండీలు తేమను పట్టి ఉంచుతాయి.
- సాధారణ తోటమట్టికి, కుండీల్లో వేసే పాటింగ్ మిక్స్‌కి, క్యాక్టస్ లాంటి మొక్కలకు వాడే మట్టిలో తేడాలుంటాయి. మొక్కకు అవసరమయ్యే మట్టిని పరిగణనలోకి తీసుకుని ఎంచుకోవాలి.
- కుండీల్లో నీరు నిలిచిపోకుండా బయటికి వెళ్లేలా మట్టితో పాటు పర్‌లైట్ లేదా ప్యూమిస్ కలపాలి.

ఇవి పాటించండి

- వేర్లు బలంగా, ఆకులు పచ్చగా ఉండాలంటే చక్కెర పాలు, చక్కెర నీరు అందించొచ్చు.
- గుడ్లు ఉడకబెట్టిన నీరు, కాఫీ పొడి లాంటివి మట్టికి బలాన్నిస్తాయి.
- కిరణజన్య సంయోగక్రియ సరిగ్గా జరగాలంటే ఆకులపై దుమ్ము లేకుండా జాగ్రత్త పడాలి.
- మొక్కకి అన్ని వైపులా ఎండ పడేలా కుండీని అప్పుడప్పుడు తిప్పుతూ ఉండాలి.
- చీడ, పీడలను నివారించేందుకు వేపనూనె స్ప్రే చేయొచ్చు.
- పించింగ్ టెక్నిక్‌ని పాటిస్తే మొక్క గుబురుగా పెరుగుతుంది.

ఫింగర్ టెస్ట్

మొక్కకు నీరు పోసేటప్పుడు మట్టిలో రెండు అంగుళాల వరకు వేలు పెట్టి చూడాలి. దీన్ని 'ఫింగర్ టెస్ట్' అంటారు. మట్టి పొడిగా ఉంటేనే నీరు పోయాలి. ఆకులు పసుపు రంగులోకి మారితే అతిగా పోసినట్లు అర్థం. కొన్ని పామ్ చెట్లకు వారానికి ఒకసారి నీరు పోయాలి. స్నేక్ ప్లాంట్, జెడ్ జెడ్ ప్లాంట్‌లకు నెలకోసారి నీరు పోసినా పెరుగుతాయి. స్నేక్ ప్లాంట్, పోథోస్, జెడ్ జెడ్, స్పైడర్ ప్లాంట్స్ తక్కువ వెలుతురులోనూ బతికేస్తాయి. ఆరుబయట పెంచాలనుకుంటే పుదీనా, ముల్లంగి, బంతిపూల లాంటివి మేలు.

అతిగా నీరు పోయొద్దు

అతిగా నీరు పోయడం, కుండీలను తరచుగా మార్చడం చేయొద్దు. తక్కువ ఎండ కావాల్సిన మొక్కలను తీవ్రమైన ఎండలో ఉంచకూడదు. ఇలా చేస్తే అవి చనిపోతాయి. అరటిపండు, బెల్లం, నీరు కలిపి నాలుగైదు రోజులు ఉంచి పిచికారి చేస్తే బలహీనమైన, ఎండిపోతున్న మొక్కలను కాపాడుకోవచ్చు. చక్కెరకు వెనిగర్ కలిపి అందిస్తే పుష్పించే మొక్కలకు మంచిది. పుల్లటి మజ్జిగ వేస్తే మొక్క ఆరోగ్యంగా ఉండి, చిగురు వేస్తుంది.

– దివ్య సుధ, శాస్త్రవేత్త,
రాస్ కృషి విజ్ఞాన్ కేంద్రం, తిరుపతి

- ఈనాడు, అమరావతి